క్లుప్తంగా

దెబ్బతిన్న పంటల పరిశీలన



సిరికొండ: మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను శుక్రవారం డీఏవో వాజిద్ హుస్సేన్ పరిశీలించారు. నష్ట పోయిన పంటలను అంచనా వేసి, నివేదిక ప్రభుత్వానికి పంపిస్తామని ఆయన తెలిపారు. ఏడీఏ ప్రదీప్ కుమార్, ఏవో నర్సయ్య, హొన్నాజీపేట్ సొసైటీ వైస్ చైర్మన్ రాములు, ఏఈవోలు ఉన్నారు.

అడవులను రక్షించాలి



సిరికొండ: ప్రతి ఒక్కరూ అడవులను రక్షించాలని సిరికొండ ఎఫ్ఆర్వో రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో శుక్రవారం ఆయన సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. రవీందర్ మాట్లాడుతూ.. అటవీ ప్రాంతంలో చెట్లను నరికివేసి, ఆక్రమణలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటవీ సిబ్బంది నిరంతరం వారి పరిధిలోని సెక్షన్లో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

కాలువకు మరమ్మతులు

జక్రాన్‌పల్లి: మండలంలోని మనోహరాబాద్ గ్రామ శివారులో రామడుగు ప్రాజెక్టు ఎడమ కాలువకు శుక్రవారం స్థానిక రైతులు మరమ్మతులు చేపట్టారు. ఎడమ కాలువకు అక్కడక్కడ గండ్లు పడడంతో నీరు వృథాగా పోతోంది. దీంతో ఎర్రకుంటకు రావాల్సిన నీరు రాకపోవడంతో రైతులు మరమ్మతులు చేపట్టారు. అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని వారు కోరారు.

మందులను అందించాలి



డిచ్‌పల్లి: ప్రభుత్వ ఆస్పత్రిలో మందులను అందుబాటులో ఉంచాలని పీవోడబ్ల్యూ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం మండల కేంద్రంలోని ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహించి, మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ఆస్పత్రిలో అన్నిరకాల వైద్యసేవలు అందుబాటులో ఉంచాలని, మందులను రోగులకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, అమూల్య, లత, ఐఎఫ్‌టీయూ నాయకులు మురళి, సాయగౌడ్, మోహన్, సాగర్, మేమాంజలి, సుచిత్ర తదితరులు ఉన్నారు.

పల్లెలకు ఆర్టీసీ సర్వీసులను పెంచాలి

మోపాల్: మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ సర్వీసులను పెంచాలని పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలో శుక్రవారం వారు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్టీసీ అధికారులు బస్సు ట్రిప్పుల సంఖ్య తగ్గించడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే కులాస్‌పూర్, ముల్లంగి, మంచిప్ప, గాంధారి ప్రాంతాలకు యథావిధిగా బస్సుల ట్రిప్పులు పెంచాలని డిమాండ్‌చేశారు. సభ్యులు లలిత, అమూల్య, భాగ్య, సువర్ణ, సునంద, లక్ష్మీ, దండు మహేష్, సాయాగౌడ్, అమృత, గంగామణి, జమున, నవనీత పాల్గొన్నారు.

వానాకాలం సీజన్‌లో ధాన్యాన్ని దించుకోం

సుభాష్‌నగర్: రాబోయే వానాకాలం సీజన్‌లో రైతుల నుంచి ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని తాము దించుకోబోమని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోటూరి దయానంద్ గుప్త అన్నారు. నగరంలోని శ్రద్ధానంద్ గంజ్‌లో ఉన్న రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అంతకుముందు కలెక్టర్, అదనపు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పౌరసరఫరాలశాఖ కమిషనర్‌కు లేఖను మెయిల్ ద్వారా పంపించారు. అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్ గౌడ్, మునీరుద్దీన్, శ్రీనివాస్, సూరజ్, రమణారెడ్డి, విఠోబా హజారే, గాలి నాగరాజు, జవ్వాజీ భూమయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.

నల్లవెల్లిలో దంత వైద్య శిబిరం



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం శీను నాయక్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.

నగరంలో చవితి సందడి





నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో పూజాసామగ్రిని కొనుగోలు చేస్తున్న ప్రజలు.. పూల దుకాణాల వద్ద పూలు కొనుగోలు చేస్తున్న జనం

నిజామాబాద్ రూరల్: నగర మార్కెట్‌లో శుక్రవారం 'వినాయక చవితి' సందడి నెలకొంది. నేడు పండుగకు కావాల్సిన పూజాసామగ్రి, పూలు, పండ్లు, డెకరేషన్ సామగ్రి విక్రయాలతో నగరంలోని ప్రధాన ప్రాంతాలు కిటకిటలాడాయి. పండుగ నేపథ్యంలో పండ్లు, పూల వ్యాపారులు ఒక్కసారిగా రేట్లు పెంచేయడంతో ప్రజలు ఇబ్బందులు పడినా, తప్పనిసరై కొనుగోలు చేశారు. మరోపక్క నగరంలోని గణేశ్ విగ్రహాల విక్రయకేంద్రాల వద్ద కొనుగోలుదారులతో సందడిగా మారింది. నగరంలోని రోడ్లపై ఎటు చూసినా వినాయక ప్రతిమాల తరలింపులే కనిపించాయి. జిల్లాలోని వివిధ గ్రామాల ప్రజలు నగరానికి విచ్చేసి, వినాయక ప్రతిమలు కొనుగోలు చేశారు. వాటిని ప్రత్యేక వాహనాల్లో ఆయా గ్రామాలకు తీసుకువెళ్లారు.



నగరంలోని మార్కెట్ వద్ద..





ట్రాక్టర్‌పై గణనాథుడిని తరలిస్తున్న మండప నిర్వాహకులు.. విగ్రహాన్ని ట్రాలీలోకి ఎక్కిస్తున్న యువకులు

మట్టి గణపతులను పూజించాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు మట్టి విగ్రహాలను నెలకొల్పి, పూజించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. నగరంలోని కిసాన్ షాపింగ్ మాల్ వద్ద శుక్రవారం సాయంత్రం ధన్‌పాల్ లక్ష్మీబాయివిఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఆయన పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ట్రస్ట్ ఆధ్వర్యంలో 17 ఏళ్లుగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈయేడాది వెయ్యి మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేశామని పేర్కొన్నారు. అలా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందూరు గణేష్ మండపాలకు రెండోరోజు ఎమ్మెల్యే ధన్‌పాల్ ఆర్థికసాయాన్ని కొనసాగించారు. పది ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మండపాల నిర్వాహకులకు ఆర్థికసాయం చేశారు. ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. రెండ్రోజుల్లో దాదాపు 700 మండపాలకు ఆర్థికసాయం అందించామన్నారు. నియోజకవర్గ ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ట్రస్ట్ ప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నగరంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



గణేశ్ చందాల కోసం ఎమ్మెల్యే వద్దకు భారీగా తరలివచ్చిన మండపాల నిర్వాహకులు

ఐటీఐలో అడ్మిషన్లు

నిజామాబాద్‌అర్బన్: కమ్మర్‌పల్లి ఐటీఐలో నాలుగో విడత అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ ట్రేడ్లలో111 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు హాజరు కావాలన్నారు. ప్రభుత్వ బాలికల ఐటీఐ శివాజీనగర్‌లో మిగిలిన సీట్లకు నాలుగో విడత అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 20 వరకు అడ్మిషన్లు కొనసాగుతాయన్నారు. 14 ఏళ్లు పైబడిన వారు అర్హులన్నారు.

పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ నియామకంపై హర్షం

డిచ్‌పల్లి(నిజామాబాద్ రూరల్): తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ నియామకంపై నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తన చిన్ననాటి స్నేహితుడు, నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడే మహేష్ కుమార్‌గౌడ్ పీసీసీ అధ్యక్షుడిగా నియమించబడటం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియామకానికి ఆమోదం తెలిపిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

'అర్బన్'లో క్రీడల అభ్యున్నతికి ఎమ్మెల్యే కృషి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో క్రీడల అభ్యున్నతికి ఎమ్మెల్యే ధన్‌పాల్ కృషి చేస్తున్నారని బీజేపీ కార్పొరేషన్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ న్యాలం రాజు పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నగంరలో మినీ స్టేడియం, ఇండోర్ మైదానం, క్రీడాకారులకు ప్రోత్సాహం, కోచ్‌ల నియామకంపై ఎమ్మెల్యే పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ చుట్టపుచూపుగా నెలకొకసారి నియోజకవర్గానికి వస్తున్నారన్నారు. నగరానికి ఇటీవల మంజూరైన క్రీడామైదానం, సింథటిక్ ట్రాక్‌ల మంజూరు, ఇతర అభివృద్ధి అంతా తానే చేస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే కృషితోనే ప్రభుత్వం మంజూరు చేసిందని, ఆ ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అభివృద్ధి పనుల శంకుస్థాపన షబ్బీర్‌అలీ చేస్తామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. కేవలం కమీషన్లు, కబ్జాల కోసమే షబ్బీర్‌అలీ నగరంలో పర్యటిస్తున్నారని విమర్శించారు. షబ్బీర్‌అలీకి నియోజకవర్గంపై చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేయించాలని డిమాండ్‌చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, నాయకులు శీల శ్రీనివాస్, మీసేవ శ్రీనివాస్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

రక్షిత మృతిపై విచారణ చేయించండి

నిజామాబాద్‌అర్బన్: వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో మృతి చెందిన విద్యార్థిని రక్షిత మృతిపై విచారణ చేయించాలని కోరుతూ ఆమె తండ్రి విష్ణు పీడీఎస్‌యూ నాయకుల ద్వారా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని శుక్రవారం అందజేశారు. తమ కుమార్తె మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని, ఆ రోజు హాస్టల్లో జరిగిన సీసీ కెమెరాలు దృశ్యాలు తమకు చూయించలేదని వెంటనే తగు విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నాయకులు జన్నారపు రాజేశ్వర్, పెద్ది సూరి, మహిపాల్ మహరాజ్, కార్తీక్, ప్రిన్స్, మహేశ్, దేవిక, ప్రేమ్, బాధిత కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానం ప్రవేశపెట్టాలి

బాల్కొండ: ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమీలేయర్ విధానం ప్రవేశపెట్టాలని దళిత వికాస సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ డిమాండ్ చేశారు. దళిత వికాస సమితి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా నుంచి చేపట్టిన పాదయాత్ర శుక్రవారం ముప్కాల్, బాల్కొండ మండలాలకు చేరుకుంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత వర్గాల్లో ఉన్న అసలైన పేదవారికి రిజర్వేషన్లు దక్కాలంటే క్రిమిలేయర్ విధానంను వెంటనే ప్రవేశపెట్టాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిట్ల గంగాధర్, నాయకులు సాయికుమార్, రమేశ్, శ్రీకాంత్, కార్తిక్, రాజన్న పాల్గొన్నారు.

8 నుంచి జిల్లా సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపికలు

నిజామాబాద్‌నాగారం: డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాలలో ఈనెల 8న బాలికల జూనియర్ సాఫ్ట్‌బాల్ జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర ఎంపిక పోటీలు ఈనెల 9న ఆర్మూర్ బాలుర పాఠశాల క్రీడమైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

నిజామాబాద్‌నాగారం: కేర్ డిగ్రీ కళాశాల విద్యార్థి షేక్ బిలాల్ రాష్ట్రస్థాయి 'ఉషూ' పోటీల్లో ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కేర్ కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థిని ఆయన అభినందించారు. ప్రిన్సిపల్ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నరేష్ పాల్గొన్నారు

సంక్షిప్తం

శంభునిగుడి హుండీ లెక్కింపు

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని శంభుని గుడిలో శుక్రవారం ఆలయ హుండీని ఆలయ చైర్మన్ గాండ్ల లింగం ఆధ్వర్యంలో లెక్కించారు. సుమారు రూ.54,772 ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు. అధికారులు కమల, రవీందర్, కిషోర్, , దర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ

డిచ్‌పల్లి: మండలంలోని కొరట్‌పల్లి తండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం తల్లిదండ్రుల కమిటీ సహకారంతో యూనిఫామ్స్ పంపిణీ చేశారు. అలాగే గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామస్తులు, యువకులు ఏకమై గత రెండు సంవత్సరాలుగా పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రారంభించి ఇద్దరు విద్యావలంటీర్‌లను ఏర్పాటుచేసుకొని జీతాలను చెల్లిస్తున్నారు. ప్రభుత్వం కూడా తమకు సహాయం అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

గిరిరాజ్ విద్యార్థులకు కార్పొరేట్ ఉద్యోగాలు

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ కళాశాలలో ఇటీవల టీఎస్‌కేసీ, దేశ్‌పాండే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా, వారు ఉద్యోగాలు పొందినట్లు ప్రిన్సిపాల్ రాంమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు.

ఆశవర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నిజామాబాద్‌నాగారం: ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఈమేరకు శుక్రవారం వారు నగరంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు. సంఘ ప్రతినిధులు నూర్జహాన్, యూనియన్ ప్రతినిధులు రేణుక, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పీడీకి సన్మానం

నిజామాబాద్‌నాగారం: నగరంలో శుక్రవారం వ్యాయామ ఉపాధ్యాయుడు రవిని డీఈవో దుర్గాప్రసాద్ సన్మానించారు. జిల్లాలో క్రీడల పరంగా ఉత్తమ సేవలందించినందుకు ఆయనను సన్మానించారు.

కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర ఉత్తమ టీచర్

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై, సన్మానం పొందిన ముద్దు కృష్ణ శుక్రవారం కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును మర్యాదపూర్వకంగా కలిశారు. స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించాలి

నిజామాబాద్‌అర్బన్: ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని, ఇందుకోసం సిబ్బంది వివరాలను సక్రమంగా సేకరించాలని మున్సిపల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. నగరంలో జరుగుతున్న ఓటర్ సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. 18సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని యువతను కోరారు. సర్వే సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. సకాలంలో సర్వే పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు ఉండకూడదన్నారు.

గణేష్ నిమజ్జనం రూట్ పరిశీలన

నగరంలో గణేష్ నిమజ్జనం రూట్లను మున్సిపల్ కమిషనర్ మకరంద్ శుక్రవారం పరిశీలించారు. నిమజ్జనం ఏరియాలో ఏర్పాట్ల కోసం తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జనం రూట్లలో రోడ్లను బాగు చేయించాలని, విద్యుత్ దీపాలు ఉండేలా జాగ్రత్త తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు.

పాఠశాల తనిఖీ

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కోటగల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంఈవో సేవులా నాయక్ తనిఖీ చేశారు. విద్యార్థులచే పాఠాలను చదివించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. హెచ్ఎం రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రెవెన్యూ డివిజన్ అధికారి శుక్రవారం పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 9 నుంచి 20వ తేదీ వరకు పూర్తి చేసిన దరఖాస్తులను ఆర్డీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఖాళీగా ఉన్న రేషన్ కేంద్రాల వివరాలు

మండలం	గ్రామం	రిజర్వేషన్
ధర్పల్లి	రేకులపల్లి	ఓసీ(మహిళ)
డిచ్‌పల్లి	ఘన్‌పూర్	ఎస్సీ(మహిళ)
డిచ్‌పల్లి	యానంపల్లి	ఓసీ
డిచ్‌పల్లి	దేవుపల్లి/అమృతాపూర్	బీసీ-ఏ(మహిళ)
ఇందల్వాయి	ఇందల్వాయి	ఓసీ
ఇందల్వాయి	తిర్మన్‌పల్లి	వీహెచ్(మహిళ)
ఇందల్వాయి	తిర్మన్‌పల్లి	ఎస్సీ
నిజామాబాద్ నార్త్	ద్వారకానగర్	ఎస్సీ(మహిళ)
నిజామాబాద్ నార్త్	నాందేవ్‌వాడ	ఓసీ(మహిళ)
నిజామాబాద్ నార్త్	దుబ్బ	బీసీ-బీ
నిజామాబాద్ నార్త్	దుబ్బ	ఎస్టీ
నిజామాబాద్ నార్త్	మార్వాడిగల్లి	ఓసీ
నిజామాబాద్‌రూరల్	ముత్తకుంట	ఎస్సీ
నిజామాబాద్ రూరల్	కేశాపూర్	ఈడబ్ల్యూఎస్
నిజామాబాద్ సౌత్	వీక్లీబజార్	బీసీ-ఏ
నిజామాబాద్ సౌత్	వీక్లీబజార్	ఓసీ(మహిళ)
నిజామాబాద్ సౌత్	హైమద్‌పురకాలనీ	హెచ్‌హెచ్(ఓపెన్)
నిజామాబాద్ సౌత్	మైసమ్మవీధి	ఓసీ
నిజామాబాద్ సౌత్	ఖిల్లారోడ్డు	ఎస్టీ(మహిళ)
నిజామాబాద్ సౌత్	హజాంకాలనీ	ఓసీ(మహిళ)
నిజామాబాద్ సౌత్	బడాబజార్	బీసీ-బీ
నిజామాబాద్ సౌత్	బడాబజార్	ఈడబ్ల్యూఎస్
సిరికొండ	చిన్నవాల్గోట్	ఓసీ
సిరికొండ	న్యావనంది-2	ఓసీ(మహిళ)
మోపాల్	బోర్గాం(పి)	ఓసీ
మోపాల్	తాడెం	ఓసీ(మహిళ)
మోపాల్	కులాస్‌పూర్	ఓసీ

మట్టిగణపతుల పంపిణీ





నగరంలో మట్టిగణపతులను అందజేస్తున్న మదర్‌హుడ్ ఆస్పత్రి సిబ్బంది.. ధర్పల్లి ప్రభుత్వ కళాశాలలో..

సాక్షినెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో శుక్రవారం పలు స్వచ్ఛంద సంస్థలు, వివిధ వర్గాల వ్యాపారులు, యాజమాన్యాల ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. పలువురు సభ్యులు మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ కోసం మట్టి గణపతిని పూజించాలని వారు కోరారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులు మట్టి గణపతులు తయారు చేసి, ప్రజలకు పంపిణీ చేశారు. ధర్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మట్టి గణపతులను ప్రిన్సిపాల్ జ్యోతి అందజేశారు.





నగరంలోని రామకృష్ణ విద్యానికేతన్ పాఠశాలలో.. నిజామాబాద్ నగరంలో..

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



టీచర్లను సన్మానిస్తున్న షోరూం నిర్వాహకులు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని వరుణ్ మోటార్స్ షోరూంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి డీఈవో దుర్గాప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, మాట్లాడారు. అనంతరం 100 మంది ఉపాధ్యాయులను వరుణ్ మోటార్స్ షోరూం వారు సన్మానించారు. షోరూం మేనేజర్ రమణగుప్తా, మధు, వెనిగళ్ల సురేష్, శంకర్, కృష్ణారెడ్డి, రవీంద్రనాథ్‌ఠాగూర్, సదానంద పాల్గొన్నారు.

జేసీఐ అలుమ్ని క్లబ్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌నాగారం:నగరంలోని ఇందూరు యువత కార్యాలయంలో శుక్రవారం జేసీఐ అలుమ్ని క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్‌డే సందర్భంగా 15 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను సన్మానించారు. మూడవ టౌన్ ఎస్సై మహేశ్, క్లబ్ ప్రతినిధులు బంగారి వీరబ్రహ్మం, విజయానంద్, నయాన్, పురుషోత్తం రెడ్డి, మద్దుకూరి సాయిబాబు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,200	వెండి (కిలో)	88,000
22 క్యారెట్స్	68,450		


– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	20	40
బీరకాయ	35	50	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	10	20	బీట్‌రూట్	30	50
పాలకూర	80	120	కరివేపాకు	40	60
మెంతికూర	80	120	చామగడ్డ	40	60
కొత్తిమీర	100	130	గోరుచిక్కుడు	30	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 35 చిన్నకథ(తెలుగు)-10.10
సరిపోదాశనివారం-12.55,7.15,10.25

స్క్రీన్-2 గ్రేటెస్ట్(తెలుగు)-10.00,7.10, 10.35
35 చిన్నకథ(తెలుగు)-1.30, 4.20

స్క్రీన్-3 గ్రేటెస్ట్(తెలుగు)-12.40,4.10
35 చిన్నకథ(తెలుగు)- 7.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 35-చిన్నకథ(తెలుగు)-12.30
సరిపోతు శనివారం-3.35,10.30
స్త్రీ-2(హిందీ)-7.10

స్క్రీన్-2 ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-10.30,2.15,6.00,9.45

స్క్రీన్-3 ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-12.15
35-చిన్నకథ(తెలుగు)-4.00, 7.05,10.10

స్క్రీన్ -4 స్త్రీ-2(హిందీ)-1.10,4.25,10.15
స్పీడ్-220(తెలుగు)-7.40

లలితామహల్ సరిపోదా శనివారం (తెలుగు)

దేవి ది గోట్(తెలుగు)

నటరాజ్ గబ్బర్‌సింగ్ (తెలుగు)

విజయ్ 35 చిన్నకథ (తెలుగు)-